JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్తుల ప్రపంచం

ఆగస్టు 2023

# మెలకువగా ఉండుడి!

నశించిపోవుచున్న ఆత్మలకొరకు, దేశమును
నాశనమునుండి కాపాడుటకు మీరు
మెలకువగా ఉండి ప్రార్థించండి!!



# ప్రధాన ద్వారము!

## ప్రియమైన యవ్వన హృదయులకు ప్రియమైన శుభములు!

ఇండియా దేశమును కదిలించిన అతి పెద్ద సంఘటనే నవంబర్ 26, 2008లో జరిగిన Mumbai Attack. ఈ తాకిడిని 28/11 అని కూడ చెప్పవచ్చును. పాకిస్తాన్ నుంచి వచ్చిన 10 తీవ్రవాదులు, ముంబయిలో 12 స్థలములలో తూపాకి కాల్చుట మరియు మందుపాత్రతో తాకిడి జరిపి 17 దేశములకు చెందిన 175 ప్రాణలను బలి తీసుకొని, 8 దేశములకు చెందిన 300 మందిని గాయపరచినారు. మూడు రోజుల తరువాత NSG Force మరియు పోలీసు శాఖ ప్రయత్నమువలన అన్ని సమస్యలు అదుపులోకి తీసుకొనివచ్చారు. ఇందులో 15 పోలీసువారు 2 NSG Commandosలు మరణించారు.

ముంబయి పట్టణము యొక్క ఇంత పెద్ద దుస్థితి లేద తాకిడి జరుగుటకు కొందరి ఏమారుపాటు వల్లనే అని కొన్ని సమాచారములు చెప్పుచున్నది. 10 మంది తీవ్రవాదులు ముంబయిలో ఒక చోట వచ్చి కాలుమోపినప్పుడు: అక్కడున్న మత్స్యకారులు ఎవరు అని అడిగియున్నారు. వెంటనే వారు రక్షణ శాఖయొద్ద సమాచారమిచ్చి కూడా వారు ఎటువంటి చర్య తీసుకొనలేదు. ఇంకా ఇదే తీవ్రవాదులు Taj Hotelలో బసచేసి నిఘా పెట్టారు. అర్ధరాత్రి ఒక్కొక్క గుంపుగా నడచి వెళ్ళి చూసి తర్ఫీదు తీసుకొన్నారు అని చెప్పబడుచున్నది. ఇంకా వీరికి సహాయం చేయుటకు 2 వ్యక్తులు Sim Card తీసుకొని ఇచ్చారు అని చెప్పబడుచున్నది. ఇలా మనదేశములో ఎవరు వచ్చియున్నారు అని మెలకువగా ఉండి గమనించకుండా ఉండుటచేతనే, ఇంకా మనయొక్క దేశములో తీవ్రవాద చర్యలు అప్పుడప్పుడు జరుగుచున్నవి. మెలకువగా ఉండవలసిన వీరుడు, మెలకువను మరచినట్లయితే ఇంత మంది పెద్ద విపత్తు జరుగుటకు అవకాశముండును.

**నాకు ప్రియమైన యవ్వనస్థుడా! దేవుడు, నీవు మెలకువగా ఉండవలసిన ఒక వీరుడిగా ఉండాలి అని కోరుచున్నాడు. ఒక పక్క నీవు ఆయన రాకడకు సిద్ధముగా ఉండాలి. మరోవైపు ఆయన రాకడకు అనేకులు సిద్ధపడుటకు మెలకువగా ఉండాలి.**

**నీవు నిద్రించినట్లయితే విరోధి 'గురుగులు' అనే ఆపదను, 'పాపము' అనే అవలక్షణమును, 'ఇచ్ఛ' అనే హంతకుడు కూడ విత్తుచూనే యుండును.**

నీ మెలకువ ప్రార్థన,
కన్నీటి ప్రార్థన.
నీ దేశమును శత్రువుయొక్క
ఆపద నుండి కాపాడుటకు.
నీ హృదయముయొక్క భారము,
సువార్త ప్రకటించు మార్గము,
నీ దేశమును ఉజ్జీవము వైపునకు
తీసుకొని వెళ్ళును.
యోవేలు సంతతీ
మెలకువగా ఉండి, మేలుకో
నే దేశము నీ చేతులలో;
నీ దేశములో ప్రార్థనలోను.
సువార్తతోను నింపు....

క్రీస్తు పరిచర్యలో
అవినాష్



## ఆలోచనలో గొప్పవారు





# ప్రకృతి ద్వారా శత్రువులను కూల్చినవాడు!

పరిశుద్ధగ్రంథములో ఇశ్రాయేలు ప్రజలకు వ్యతిరేకంగా యుద్ధములు పోరాటములు వచ్చినప్పుడు, వారికి ప్రభువు అమలుచేసిన యుక్తులను గురించి ఈ “ఆలోచనలో గొప్పవారు” అనే ధారావాహిక శీర్షికలో మనము చదువుచున్నాము. ఆ వరుసలో ఈ నెల మనము చూడబోయేది, సర్వమును సృష్టించిన ప్రభువు తన ప్రజల మంచిజీవితముకొరకు ప్రకృతిని బట్టి శత్రువులను ఓడించి యుద్ధము చేసిన సంఘటనను గురించి ఎరిగియున్నారా?

అవును! ఆలోచనలో గొప్పవారు మన ప్రభువు రాళ్ల వర్షముద్వారా తన ప్రజలను విజయమునను గ్రహించారు.

### యెహోషువ రాళ్లవర్షము!

- ఇశ్రాయేలీయులు కనాను దేశమును స్వతంత్రించుకుంటున్న సమయములో, కనానుకు చెందిన 5 రాజులు తమ భారి సైన్యముతో గిబియోనీయులను ఎదుర్కొనుటకు వచ్చారు.
- వారిని కాపాడుటకు యెహోషువయు అతని సైన్యమును రాత్రి అంతయు నడుచుకొనివెళ్ళారు. ఉదయమున ప్రారంభమైన యుద్ధము జరుగుతునే యున్నది.

### ఏమైంది అని మీకు తెలుసునా?

యెహోషువ వైపున శర్వశక్తిమంతుడుండినందువలన, 5 రాజులు కలిగిన కనానీయులు భారీ సైన్యము, నాలుగు వైపుల చెదరి పరుగెత్తారు.

### శ్రమించడముతోటే యుద్ధము ముగిసినదా?

అదే కాదు! కారణం ఆలోచనలో గొప్పవారైన మన ప్రభువుయొక్క యుద్ధమే అప్పుడే ప్రారంభమయ్యింది.

అవును! ప్రభువు చెదరి పోయిన కనానీయుల మీద గొప్ప వడగండ్ల (పెద్దరాళ్ళు) రాళ్లను ఆకాశమునుండి పడవేసెను (యెహోషువ 10:11)

దీని ఫలితమే, ఇశ్రాయేలు ప్రజలు కత్తివాత చంపినవారికంటె, వడగండ్లవర్షముచేత మరణించిన వారు ఎక్కువయ్యారు.

దీనిని చదువుచున్న ప్రియమైన హృదయులారా! మీ జీవితములో మీరు చూసిన శత్రువులకన్నా మీరు చూడని ఎంతో మంది శత్రువులను ప్రభువు సంహరించుచున్నారు అన్నదానిని మీరు గ్రహించుచున్నారా?

అవును! మనలను ప్రతిరోజు కనుపాపవలె కాపాడే మన ప్రభువు మనతో ఉండుటవలన ధైర్యముగా వెళ్లెదము, “యెహోవా నాకు వెలుగును రక్షణయునైయున్నాడు, నేను ఎవరికి భయపడుదును? యెహోవా నా ప్రాణదుర్గము, ఎవరికి వెరతును?” (కీర్తనలు 27:1).

# Bike Stunting




యవ్వన వయస్సులోనే బైక్ పైన మోహముతో, అందులో సాధించాలి అని Bike Ride తర్ఫీదు తీసుకొని దానికోసమే తనను అప్పగించుకొనిన సహోదరుని, దేవుడు దానినుండి విడిపించి, ఈ నాడు ఎంత ఆశీర్వదముగా ఉంచుకొనియున్నాడు అనునది ఆయనవద్దనే అడుగుదామా?

## మీయొక్క కుటుంబము మరియు బాల్యమునుగురించి చెప్పండి?

నా పేరు జాన్ వెస్లీ. నేను వేలూరు జిల్లాలో శ్రీ దేవానందన్ – శ్రీమతి మాలతి దంపతులకు కుమారుడిగా జన్మించాను. నా తండ్రిగారు CRPF లో పనిచేయుచున్నాడు. నా తల్లిగారు ఇంటినుండి Sunday School జరుపుతారు. నాకు ఒక అక్కగారున్నారు. వారికి వివాహమయ్యింది. నేను క్రైస్తవ కుటుంబములో పుట్టి పెరిగాను. కాబట్టి చిన్నప్పటినుండి ఆలయమునకు వెళ్ళుటలోను, Sunday Schoolకు అనుభవములోను నా తల్లిదండ్రులు నన్ను జాగ్రత్తగా నడిపించారు. నేనుకూడ నాయొక్క చిన్ననాటినుండే చక్కగా ఆలయమునకు వెళ్లి, గ్రంథమును చదివి, తప్పకుండా ప్రార్థన చేయుచువచ్చాను.

## సరి, మీ యొక్క పాఠశాల చదువు మరియు యవ్వన ప్రాయములో మీ జీవితము ఎలాగున్నది?

పాఠశాల చదువును బాగా చదువేవాడిని. 2017వ సంవత్సరము 12వ తరగతి చదువుచున్నప్పుడే నాకు Freestyle Motorcycle Stuntriding అనే మోటార్ Sports గురించి విని దానిని గురించి youtubeలో చూసి తెలుసుకున్నాను. 12వ తరగతి చదివిన వెంటనే అదే శ్రద్ధతో, మా ఇంట్లో ఉన్న ఒక 100CC బైకును తర్ఫీదుకొరకు ఉపయోగించాను. నా యొక్క తండ్రిగారు CRPF లో northలో ఉన్నందువల్ల, మా అమ్మగారిని ఏమార్చుకొని ఆ బైకును తర్ఫీదుకొరకు ఉపయోగించుటకు ప్రారంభించాను. నేను ఏమార్చి బైకు నడుపుటను ప్రభువు అమ్మగారికి తెలియజేశారు. నేను శ్రద్ధతో కఠిణముగా తర్ఫీదు తీసుకొంటు వస్తే, 2018వ సంవత్సరము ముగింపులో నా తండ్రివద్ద చెప్పి 200CC బైకు కొనమన్నాను.





## బైక్, తీసి చాలా అత్యుతతో నేర్చుకొన్నారు... దాని తరువాత చదువును కొనసాగించారా లేదా Stuntridingలో శ్రద్ధ చూపించారా?

పాఠశాల చదువును ముగించి కళాశాల చదువును ముగించాను. నేను Freestyle motorcycle stuntridingలో చాలా సూక్ష్మమైన విషయాలను తెలుసుకున్నాను బాగా stunt చేయుటను చూసి ఇండియాయొక్క అతిపెద్ద stunt teamలో ఉండి, సహచర జట్టుగా (Sub Team) వెళ్ళుటకు ఆహ్వానము అందింది.



ప్రభువు యొక్క కృపలో నాయొక్క కళాశాల చదువును అప్పుడే పూర్తి చేసియున్నాను. మా యొక్క జట్టులో ఉన్న 4 వ్యక్తులు కలిసి. 2020వ సంవత్సరము Teamwheelzupఅనే పేరు కలిగి మేము ఒకటిగా పనిచేయుటకు కోయంబత్తూరుకు ఆహ్వానింపబడ్డాము. అప్పుడు లాక్డౌన్ సమయముగా ఉన్నందువల్ల పోవుటకు కాలేదు. అయినకూడా మేము ఉన్న ఊరిలోనే ఎక్కువగా సాధన చేశాము. ఒక రోజుకి సుమారు 5 గంటల సేపు సాధనలో ఉండేవాడిని సాధనలో చేయబడే అన్ని చాయాచిత్రాలు, వీడియోలు వెనువెంటనే ఇన్స్టాగ్రాములో upload చేసి, కొన్ని నెలలోనే మా Teamwheelzup అకౌంట్ 15 వేల followersను పొందింది.

## బైక్ సాధన ముగించి ఒక Team ఏర్పాటుచేశారు.... దానితరువాత మీ జట్టు అభివృద్ధి ఎలాగునింది?

ఒకరోజు మా Team Leader KTM Factory Riderగా కావాలంటే క్రొత్త KTM Bike కొనవలెనని చెప్పారు. ఆ బైక్ ధర 2.30 లక్షలకు పైగా ఉన్నింది. ఇంత ధర ఇచ్చి కొనలేని పరిస్థితిలోను, నాన్నగారివద్ద నా జీవితాన్నికి చాలా ముఖ్యమైనది అని చెప్పినందువల్ల, మా నాన్నగారు చాలా మనసు కష్టముతో EMIలో కొని ఇచ్చారు.

## KTM బైక్ కొన్న తరువాత మీరు కోరుకున్న లక్ష్యాన్ని సాధించారా?

2020వ సంవత్సరము డిసెంబరు నెల కోవైకు వెళ్ళాను. అమ్మగారు కూడా నాన్నగారితో డిల్లీకి వెళ్ళారు. నేను కోయంబత్తూరుకు వెళ్ళిన తరువాత మా యొక్క Team అభివృద్ధి చెందుటకు ప్రారంభించింది. మాతో పాటు చాలా మంది విద్యార్థులు కలుసుకొనుటకు ప్రారంభించారు. వారికి తర్ఫీదునిచ్చి బాగా సంపాదించుటకు ప్రారంభించాను. ఎంత సంపాదించినను నేను ప్రభువుకు ప్రథమ స్థానాన్ని ఇచ్చుటలో తప్పలేదు. అన్ని బాగా జరుగుతున్నది. 2021వ సంవత్సరము ఫిబ్రవరి నెల 2వ తేదీ



ఉదయము 6 గంటలకు నేను Stuntriding సాధనలో ఉన్నప్పుడు అనుకోకుండా తప్పి పడిపోయి నా ఎడమచేతిలో Radial Bone ఎముక విరుగుట మరియు మోచేయి తొలగుట (Elbow dislocation) అయ్యింది. డాక్టరుగారు శస్త్రచికిత్స చేయాలి అని చెప్పి వేలూరు వైద్యశాలలో శస్త్రచికిత్స జరిగింది. దాని తరువాత అమ్మా నాన్న చాలా వేదనతో నాకు స్వస్థత కలిగేంతవరకు ఇంట్లోనే ఉండునట్లు తీసుకెళ్ళారు. ఎప్పుడు తిరిగి వస్తారు అని Team Leader నన్ను అడిగినప్పుడు ఏమి చెప్పాలి అని తెలియకుండా మిక్కిలి మనస్సు కృంగినదశలో ఉన్నాను.



## సరే, మీరు ప్రభువును వెదకుటలో ఎటువంటి లోటుచేయలేదు.... ప్రభువును అడిగేకదా వచ్చియుంటారు. అలాగైతే ఎందుకీ పరిస్థితి వచ్చింది అని ఆలోచించారా?

అవును, కోయంబత్తూరులో అన్ని బాగానే జరుగుతూవుండేది. ఎందుకు నాకు ఇలా జరిగింది అని అమ్మగారివద్ద అడిగాను. అందుకు అమ్మగారు, నీవు వెళ్ళి, దీనికి తగిన జవాబును దేవుని వద్ద అడుగు, అన్నారు. నేను కూడా పూర్ణమనస్సుతో లేఖనమును చదివినప్పుడు ప్రభువు నావద్ద పాతనిబంధన గ్రంథములో నుండి మాట్లాడినారు. దాని తరువాత నేను తిరిగి కోవైక్కు రావటము సందేహమే అని Teamను నడిపేవారివద్ద చెప్పాను. నేను తిరిగి వెళ్లలేదు అని చెప్పినవెంటనే, ఇన్స్టాగ్రామ్ accountలో ఉన్న చిన్న ఫోటోస్ మరియు వీడియోస్ తీసేసి ఆయనయొక్క పేరును మార్చివేసారు. దీనిని దాటుకొని "నేను ఆశతో కఠినముగా శ్రమించిన విషయమును నాశనంచేశారే" అని నా యొక్క హృదయము తుత్తునియలుగా విరిగిపోయింది. నాకు చేయి విరగకుండ ఉండినట్లయితే ఈనాటి వరకు స్వార్థపూరితమైన మనుష్యులవద్ద బానిసగానే ఉండేవాడిని.

కొన్ని నెలల తరువాత నేను వేలూరుకి వచ్చేశాను. తరువాత ఏమి చేయాలి అని తెలియకుండా ఉన్నాను. ప్రార్థన చేసి పై చదువుకొరకు దరఖాస్తు చేసుకున్నాను. రోజులు గడిచేకొద్ది నేను ప్రభువుతో ఎక్కువగా దగ్గరవుటకు ప్రారంభించాను. ఆత్మీయ స్నేహితులతో కలిసి పరిచర్య చేయుటకు ప్రారంభించాను. కొన్ని నెలల తరువాత మా యొక్క బంధువులలో ఒకతను నువ్వు సామర్థ్యముగలవాడివి, నేను నీకు sponcer చేస్తాను అని చెప్పిన కోరికే కలిగేమాటలను నమ్మి, నాయొక్క స్వంత ప్రయత్నమువల్లను మరల కోవైకి వెళ్ళుటకు ప్రణాళిక సిద్ధంచేసాను. అందుకొరకు కొన్ని నెలలుగా ప్రయత్నాలు చేసికూడ ఏది కూడా సఫలముకాలేదు. ఆగస్టు 10వ తేది నాయొక్క పుట్టినరోజు ఆ రోజు వెళ్లవలెనని ఆలోచించి ప్రభువు వద్ద నన్ను అప్పగించుకొన్నాను. నేను మరల కోవైకి వెళ్ళబోవుచున్నాను, మీకు చిత్తము లేనట్లయితే నన్ను ఆటంకం కలిగించండి అని ప్రార్థించి ప్రభువు యొక్క జవాబుకొరకు వేచియున్నాను. ఆగస్టు 40వ తేది వేకువజామున, నాయొక్క విద్యార్థి ఒకరు Bike stunt సాధనలో ఉండేటప్పుడు వాని మీద బైక్ పడి అతని నడుము వద్ద ఎముక విరిగి, శరీరమునుండి చెదరి యుండుటకు, నా చేతులతో ఏరుకొని వైద్యశాలకు తీసుకొని వెళ్ళుట వంటి దర్శనము చూసాను. ఆ మొదటి వారములోనే వేలూరులో జరుపబడిన యవ్వనస్థుల కూడికలో కలుసుకొనినప్పుడు, ఒక అన్నద్వారా దేవుడు మంచి వాటినే ఇస్తాడు అని ప్రభువు నాతో మాట్లాడారు. తరువాత చాలా విషయాలలో దేవుడు నన్ను దృష్టియుంచి ఆయనకు ఇష్టములేని విషయములను నాలోనుండి తీసివేసి ఆయనకు ఇష్టమైనవానిగా మార్చారు. నాకు CMC వేలూరులో మంచి ఉద్యోగము దొరుకునట్లు చేసి ఈ రోజు నన్ను ఆశీర్వాదముగా ఉంచియున్నారు.



## యవ్వనస్థులకు ఏమి చెప్పగోరుచున్నారు?

Bike stunt Riding చేసి చాలామంది యవ్వనస్థులకు ఒక తప్పుడైన ఉదాహరణగా ఉండిన నన్ను తమయొక్క కృపతో విడిపించి. ఇప్పుడు చాలామందికి సాక్ష్యముగా ఉంచియున్నారు. మీరు కూడ ఇలా దేవుని ఇష్టములేని విషయములను చేస్తుండినట్లయితే, దానినుండి బయటికి వచ్చుటకు ప్రభువువద్ద అప్పగించుకొని ప్రార్థించినప్పుడు, దేవుడు మిమ్ములను విడిపించి ఆశీర్వదించును.

**ప్రియమైన యవ్వనస్థుడా! మీరు కూడ ప్రభువుకు ఇష్టములేని పనులను చేసి సాధించాలని తలంచుచున్నారా? ప్రభువుకు ఇష్టములేనిదానిని చేయునప్పుడు అది ఆశీర్వాదముగా ఉండదు. కాబట్టి సహోదరుడు జాన్ వేస్లీలాగ ప్రభువుకు మిమ్మును అప్పగించుకొనండి! ఆశీర్వదింపబడుదురు!**



# ప్రారంభము! ముగింపు!



## దావీదు యొక్క ఆరంభము

"…. నేను యెష్షయి కుమారుడైన దావీదును కనుగొంటిని; అతడు నా యిష్టానుసారుడైన మనుష్యుడు,…." (అపోస్తలుడు. 13:22) అనే లేఖన భాగము గ్రంథములో 2 సార్లు పొందుపరచబడింది. ప్రభువు దావీదుతో నిత్యమైన నిబంధనను ఏర్పరచారు. అదిమాత్రమేకాదు, దావీదు వంశము ద్వారానే మెస్సియా అయినటువంటి యేసుక్రీస్తు పుట్టి ప్రపంచమంతటికి రక్షణనుగ్రహించారు అని దావీదు రాజును గురించి గ్రంథములో చదువుచున్నాము.ప్రభువు దావీదు మీద కృపను ఉంచుటకు కారణము ఏమి? ప్రతినెల, ఒక్కొక్క శీర్షికలో ధ్యానించబోవుచున్నాము. ఈ నెల దావీదు యొక్క ప్రారంభకాల జీవితమును గురించి చూద్దాము.

బెత్లెహేములో జీవించిన బోయజు-రూతు దంపతులకు మునిమనుమడు దావీదు. దావీదు తండ్రియయినటువంటి యెష్షయ్యికి పుట్టిన పదిమంది పిల్లలలో ఎనిమిది మంది కుమారులు మరియు రెండు కుమార్తెలు. దావీదు అందరికన్నా కనిష్టుడిగానున్నాడు. దావీదు అనేదానికి ప్రియమైనవాడు అని అర్థము. సాధారణముగా ఇంట్లో చివరిపల్లలంటే, ఏ పని చేయనివ్వరు, ఏమి అడిగినను తీసిఇస్తారు. ఏమి తప్పు చేసినను, మారము చేసి ఏడ్చిననుకూడ కనిష్టుడు అని కొట్టరు. చాలా గారబము కలిగిన బిడ్డగా పెంచుతారు.

కాని దావీదు విషయములో అలా ఉండలేదు. కుటుంబములో ఎవరిద్వారాను దావీదు గౌరవించబడలేదు (1 సమూయేలు 16:11) పనిమనుష్యులద్వారా చేయబడే దీనమైన పనిని చేయుటకు నియమించబడ్డాడు. దావీదు తన కుటుంబములో గౌరవములేని బిడ్డగాను, తోడబుట్టిన వారి ద్వారా ద్వేషింపబడినవానిగాను ఉన్నారు. దావీదు యొక్క మూడు పెద్ద అన్నలు సౌలుయొక్క సైన్యములో పనిచేసారు. ఇశ్రయేలీయులకు ఫిలిష్తీయులకు యుద్ధము జరుగుచున్నప్పుడు, తండ్రి యెష్షయి, దావీదును యుద్ధములో ఉండే సహోదరులయొక్క క్షేమమును అడిగి వచ్చుటకు పంపెను. ఆ యుద్ధరంగములో దావీదును చూసిన పెద్ద అన్న ఏలీయాబు పరిగెత్తి వచ్చి, తన తమ్ముడైన దావీదును కౌగలించుకొని, ముద్దుపెట్టి, 'ఇక్కడికి ఎందుకు వచ్చావు, యుద్ధము జరుగుచున్నది, తొందరగా ఇంటికి వెళ్ళిపో' అని ప్రేమతో మాట్లాడలేదు. బదులుగా అరణ్యములోగల ఆ కొంచెం గొఱ్ఱెలను ఎవరి వశము చేసితివి? యుద్ధమును చూచుటకే కదా వచ్చావు? నీ గర్వమును నీ హృదయపు చెడుతనమును నేనెరుగుదును; అని గద్దించాడు (1 సమూయేలు 17:28).

ఒకసారి సమూయేలు అనే ప్రవక్తను, ప్రభువు బెత్లెహేమునకు పంపి, ఒక బలి విందును అక్కడ సిద్ధముచేసి, ఆ బలి విందుకు దావీదు తండ్రియయినటువంటి యెష్షయి యొక్క (1 సమూయేలు 16:3-11) కుటుంబస్తులను ఆహ్వానించునట్లు ఆజ్ఞాపించారు. యెష్షయి యొక్క కుటుంబము మొత్తము బలివిందులో కలుసుకొన్నారు. కాని ఆ విందులో పాలుపంచుకొనునట్లు అరణ్యములో గొఱ్ఱెలను మేపుచున్న కనిష్టుడైనటువంటి దావీదుకు తెలుపబడలేదు, అతడు ఆహ్వానించబడనూలేదు. ఎంత కష్టముగా ఉంటుంది.

ఇలా దావీదు తన సహోదరులద్వారా, కుటుంబస్తులద్వారా ద్వేషింపబడి, అరణ్యములో గొఱ్ఱెలవెంట తిరిగి, ఒంటరివాడుగాచేయబడ్డ ఒక దీనమైన జీవితమునే తాను జీవించుచుండెను. కాని ఈ పరిస్థితిలోను, నా తలిదండ్రులు నన్ను విడిచినను యెహోవా నన్ను చేరదీయును. (కీర్తనలు 27:10) అని దావీదు ప్రభువులో ధృఢముగా నిలువబడి, కదల్చబడనటువంటి విశ్వాసములో ఎదిగారు. తన దేవాదిదేవునితో కలిసి జీవించే అనుభవముగలవానిగానున్నాడు. క్రొత్త క్రొత్త పాటలను పాడి ప్రభువులకు ప్రభువును మహిమ పరిచారు.

నాకు ప్రియమైన యవ్వన హృదయులారా! ఈ నెల దావీదుయొక్క ప్రారంభ జీవితమును గురించి చూసాము. వచ్చే నెల యవ్వన వయస్సులో దేవుడు దావీదును అభిషేకము చేసిన తరువాత ఆయన యొక్క జీవితములో జరిగిన సంఘటనలు గురించి చూద్దాం.





# Abuse & Affair

Heart Beat



నేను కళాశాలలో మొదటి సంవత్సరము చదువుచున్నాను. నన్ను ఒకరకమైనటువంటి బయము ఆవహించి, అప్పుడప్పుడు నిద్రలో బయపడి లేచుచున్నాను. కారణం, మా యొక్క బందువు ఒకసారి తప్పుగా నడుచుకొన్నాడు. దానితరువాత అప్పుడప్పుడు ఆ వ్యక్తి నావద్ద తప్పుగా నడుచుకొనుటకు ప్రయత్నించినది నన్ను మిక్కిలి వేదనపరచుచున్నది. ఇది నా కన్నవారివద్ద చెప్పినప్పుడు. నా కన్నవారు నన్ను నమ్మకపోవుట వలన నేను చాల కృంగిపోయాను. ఈ పరిస్థితిలో నా కళాశాలలో Senior అన్నగారి స్నేహం దొరికింది. ఆ అన్నగారివద్ద జరిగినదాన్నంతటిని చెప్పాను. ఆయన నన్ను అర్థం చేసుకొని నాకు ఓదార్పు మాటలందించాడు. ఆ అన్నగారు నావద్ద చూపిన ప్రేమ, రోజులకొద్ది ప్రేమగా మారింది. దీనిని తెలుసుకున్న నా కన్నవారు నా మీద కోపపడి ప్రతిరోజు నన్ను చిత్రహింసలకు గురిచేస్తున్నారు. తగని మాటలతో నన్ను గాయపరచుచున్నారు. నా వల్ల ఆ ప్రేమను వదలడం కుదరదు. చదువును మానివేసి ఆయనను వివాహము చేసుకొందాం అని ఆలోచిస్తున్నాను. నా యొక్క నిర్ణయము సరైనదా లేదా అని తెలియడంలేదు. నాకు సహాయము చేస్తారా? – సరళా, ఊటి.

ప్రియమైన సహోదరి సరళ! మీ యొక్క ఉత్తరము చదువుటకు వేదనకరముగాను, మిక్కిలి దుఃఖముగాను ఉన్నది. ఒకవైపు మిమ్మును బాదపెట్టిన బంధువు, మరోవైపు అర్థం చేసుకోలేని కన్నవారు. ఇలా సొంతవారే మిమ్మును కలతపెట్టినదానిని మాటలతో గాయపరచినదానిని స్పష్టముగా అర్థం చేసుకొనవనవుతుంది.

సరళ! మహిళలను చాలా మర్యాదతో చూసే ఈ దేశములో, కొన్ని ఇక్కట్లు మహిళలను ఇంకా ఒక ఆట బొమ్మగా, అమ్మే వస్తువుగా చూడటము వేదనకరమైన ఒక విషయము. ఇటువంటి పరిస్థితినుండి ఎవరి ద్వారాను సులభముగా బయటికి రావటము కుదరదు. కారణం, ఆ మానసిక ఒత్తిడి ఒకవైపు, నన్ను నమ్మవలసిన కన్నవారు నన్ను నమ్మలేదే అన్న వేదన మరోవైపు. ఇలా చాలా పోరాటములకు మధ్యలోను మీయొక్క కళాశాల చదువును కొనసాగించడం చాలా పెద్ద విషయము.

సరళ!, ఇప్పుడున్న పరిస్థితిలో మీవద్ద తప్పుగా నడుచుకొన్న వ్యక్తినుండి దూరముగా ఉండాలి. ఇంకా మీరు ఒంటరిగా ఉండుటను మానుకోండి. అలా చేయడం ద్వారా మీ యొక్క మానసిక అలసట మరియు మానసిక వేదననుండి కొంచెం బయటకు వచ్చుటకు అవకాశముంది. మరియు ఆ యొక్క వేదనకరమైన ఆలోచనలు వచ్చునప్పుడు, వెంటనే ఆ ఆలోచనలను దిశ మార్చుటకు ఒక పుస్తకము చదువుటనో లేదా నచ్చిన పాటను వినుటనో వంటి చర్యలతో పాలుపంచుకొనినట్లయితే, దీనినుండి త్వరలోనే బయటికి రాగలరు. లేదంటే ఆ ఆలోచనలతోనే మునిగి మీరు కృంగి పోనవుతుంది.

ఈ చిక్కులో నుండి బయటికి వచ్చుటకు ప్రయత్నించి మళ్ళీ మీరు ముందుకు ఒక సమస్యలో చిక్కుకొనుట వేదనకరమైనది. ప్రస్తుతం అన్నగా మెలిగిన వ్యక్తిని ప్రేమిస్తున్నాను అని చెప్పుటను నేను అర్థం చేసుకోలేకపోవుచున్నాను.

సరళ! చాలా సమయాలలో మనము మనయొక్క వేదనలను వేరొకరియొద్ద పంచుకొనునప్పుడు, మనసుకు ప్రశాంతంగా ఉంటుంది. కాని పురుషులతో చెప్పుకొనునప్పుడు ఇటువంటి సమస్యలు ఎదురుకావచ్చును. ప్రారంభములో సోదరుడిగా మెలిగిన వ్యక్తి మీకు ఆదరణకరముగాను ఓదార్పుగ మాట్లాడినందువల్ల ఎలా మీకు జీవిత భాగస్వామిక మారనవుతుంది? సరళ, ప్రస్తుతం మీరు కళాశాల మొదటి సంవత్సరము మాత్రమే చదువుచున్నారు, ఈ వయసు మీ యొక్క జీవిత భాగస్వామిని ఎంచుకునే పరిపక్వత చెందిన వయసుగా ఉండదు. ఇంకా ప్రస్తుతం

ఆయన మాట్లాడిన ఆదరణ కలిగిన మాట, ప్రియమైన సలహాలు, ఆయన మీకు జీవిత భాగస్వామిగ ఎంచుకొనుటకు తగిన వ్యక్తి అని చెప్పుటకు కుదరదు.

మీ యొక్క జీవితములో ఏర్పడిన గాయములు, రణములు ఆరుటకు ముందే, మరల మీ యొక్క జీవితము వేరోక వేదనకరమైన విషయములో పోకూడదు. కొంచెం ఆలోచించి కార్యాచరణ చేయండి. మనము దుఃఖములో ఉండునప్పుడు, నమ్మకము కోల్పోయిన పరిస్థితిలో ఉన్నప్పుడు ఎవరైన ప్రేమతో మాట్లాడినప్పుడు మనస్సుకు చాలా గొప్పగాను, ఓదార్పుగాను ఉండును. అటువంటి పరిస్థితిలోను అటువంటి సలహాలను మాత్రము తీసుకొని ఆ సమస్యనుండి బయటికి వచ్చుటకు ప్రయత్నించాలి. బదులుగా సలహాలను ఇచ్చిన వ్యక్తి మీద శ్రద్ధ వహించడం మంచి పద్ధతికాదు. దీని తరువాత కూడ 'అలా మాట్లాడిన వ్యక్తే నా జీవిత భాగస్వామి' అని నిర్ణయము తీసుకొనుట సరైనదిగా ఉండునా అని కొంచెం ఆలోచించి చూడండి.

**సరళ! ఒక వేళ ఈ ప్రేమ కొనసాగించినట్లయితే ఏమి జరుగును?**

- మీరు ప్రేమించే వ్యక్తి మీకు దొరకవచ్చును.
- మీ యొక్క కన్నవారి బంధముతో ఒక దూరం ఏర్పడవచ్చును.
- మీ వివాహానంతరము ఒకవేల మీరు ప్రేమించె వ్యక్తి మీ యొక్క పూర్వపు జీవితమును ఆధారము చేసుకొని మాట్లాడినట్లయితే లేదా సందేహపడినట్లయితే, మీ యొక్క వివాహ జీవితము ఎలాగుండును?
- ఒక వేళ వివాహానంతరము, నీవు తప్పు చేసిన అమ్మాయి కదా ముందుగా జరిగిన విషయమును చెప్పినట్లయితే, ఏమి చేస్తారు?
- ప్రేమించినంతవరకు ప్రేమికుడు, తాళి కట్టిన తరువాత భర్త. కాబట్టి ఎల్లప్పుడు ప్రేమ, అప్యాయత దొరుకును అని ఊహల్లో కోటలు కట్టుటకు కుదరదు.
- కారణం, కళాశాల చదివే ఆయనకు కావలసినంత పరిపక్వత లేనందువల్ల, మిమ్ములను ద్వేషించి వేరే ఒక సంబంధము పెట్టుకొనవచ్చును. ఇలా కొన్ని చిక్కులు వచ్చుటకు అవకాశముంది



**సరళ! ఒక వేళ ఈ బంధమును తెంపివేసి, కళాశాల చదువును కొనసాగించినట్లయితే ఏమి జరుగును?**

- ఒకవైపు ప్రేమించిన వ్యక్తిని మరచిపోవుట కఠినకరమైన విషయముగా ఉండవచ్చును, 'జీవితములో వెలుతురు వైపుకు వెళ్లుచున్నాను' అన్న తృప్తి కలుగుటకు అవకాశముంది.
- మీరు ఒక విజయముకలిగిన పట్టభద్రురాలుగా తయారుకావచ్చును.
- యవ్వన ప్రాయంలో కొన్ని సమస్యలను, కష్టములను చూసి, గురివైపుకు పరిగెత్తిన మహిళామని అని సమాజము మాట్లాడవచ్చును.
- ఏ కన్నవారు మిమ్మును సందేహ పడినారో, మీయొక్క నిర్ణయమును చూసి, మనసు మారి నా కుమార్తె స్వచ్ఛమైనది అని పొగడవచ్చును.
- మీ జీవితములో ఏర్పడిన గాయములు, మచ్చలు రోజులుగడిచేకొద్ది మాయమైపోయి, ఒక క్రొత్త ప్రారంభమును ప్రారంభించవచ్చును.
- మీ లాగ గాయపడినవారు, పరిస్థితుల ప్రభావములను చూసి తప్పుడు నిర్ణయము తీసుకొనవచ్చును, మంచి నిర్ణయమును తీసుకొనుటకు మీరు చాలామందికి సలహాలను అందించవచ్చును.

కాబట్టి సరళ, కొంచెం ఆలోచించి చూసి మంచి నిర్ణయము తీసుకొనండి. మీ యొక్క నిర్ణయము చాలా మందికి ఒక ఉదాహరణముగా ఉండవచ్చును, లేదా తప్పుడు ఉదాహరణముగా మారవచ్చును. మీ యొక్క శత్రువైనటువంటి సాతాను అయినటువంటివాడు గర్జించు సింహమువలె ఎవనిని మింగుదుమా అని వెదకుచు తిరుగుచున్నాడు, మంచి జ్ఞానముగలవారిగా మెలకువగాఉండి వానియొక్క వలనుండి తప్పించుకొనండి. మంచి నిర్ణయము తీసుకొనుటకు యేసయ్య సహాయము చేయునుగాక!

"నీకు ఉపదేశము చేసెదను నీవు నడవవలసిన మార్గమును నీకు బోధించెదను" (కీర్తనలు. 32:8)



# మెలకువగా ఉండుడి!

2012లో యేసు రాబోవుచున్నాడు, ఈ లోకము ఒక ముగింపుకు వచ్చును, యేసుని రాకడరోజు అదే అని ప్రకటనచేసి రాకడరోజు అదే అని పెద్ద సంచలనమును అమెరికాలో జరిపారు హెరాల్డ్ గెంబీంగ్ అనేవ్యక్తి. కాని ఆయన చెప్పినట్లు ఏమియు జరుగలేదు. ఈయన మాత్రమే కాదు ఈయన లాగనే చాలామంది లేచి ఇటువంటి వార్తలను లోకములో ప్రచారము చేయుచున్నారు. “మీరనుకొనని గడియలో మనుష్యకుమారుడు వచ్చును;....” (మత్తయి. 24:44) అని మన గ్రంథము స్పష్టముగా చెప్పుగా చెప్పుచున్నది.



ఈనాడు ఈ భూమిమీద యుద్ధములు, కరువులు, మరణకరమైన రోగములు, భూకంపములు అని ఆయన యొక్క రాకడకు ముందుగా ఆయన చెప్పిన అన్ని సూచనలు చాల త్వరగా నెరవేరుచున్నదానిని మనము కన్నులు చూస్తూనే ఉన్నది. తోటి మనిషిని మనిషిగా ఈ రోజు ఎవరు ప్రేమించుటలేదు, ప్రేమ తగ్గుతూనే వస్తున్నది, పాఠశాల కళాశాలకు నోటు పుస్తకముతో వెళ్ళిన కాలములు మారి పట్టా కత్తితో, మత్తు పదార్థములతో పోయి వచ్చే యవ్వనస్థులనే ఎక్కువగా ఈరోజు చూడగలుగుతున్నాము. స్వభావ ప్రేమ అనేది అకాల పాతాలములోనికి నెట్టివేయబడింది అనే చెప్పవలెను. ఒక్కొకరోజు క్రొత్త క్రొత్త కోణములో క్రొత్త క్రొత్త సంఘటనలు, మనిషియొక్క కేకలు హృదయమును గడ్డకట్టచేస్తూనే యున్నది.

వీటినన్నింటిని చూస్తూ ఉండే అన్యజాతి ప్రజలు ఇది మహా కలికాలము అని చెప్పుకొనుచున్నారు. కాని అంత్యదినములలో మనుష్యులు స్వార్థప్రియులు, ధనాపేక్షులు, బింకములాడువారు, అహంకారులు, దూషకులు తలిదండ్రులకు అవిధేయులు, కృతజ్ఞతలేనివారు, అపవిత్రులు, అనురాగరహితులు,



అతిద్వేషులు, అపవాదకులు, అజితేంద్రియులు, క్రూరులు, సజ్జనద్వేషులు, ద్రోహులు, మూర్ఖులు, గర్వాంధులు దేవునికంటె సుఖానుభవమునెక్కువగా ప్రేమించువారుగా ఉందురు. ఎందుకనగా యేసుని రాకడకు ముందుగా ఇటువంటి ప్రజలు ఈ భూమి మీద మేల్కొనెదరు అని గ్రంథము మనకు స్పష్టముగా చెప్పుచున్నది. ప్రభువుయొక్క పిల్లలుగా ఉండే మనము ఇటువంటివారిని వదిలి దూరమయి మెలకువతోను ఉండవలెను. నోవా యొక్క రోజులలో ప్రజలు దేవునిని గురించిన గ్రహింపులేనివారుగాను, తమ ఇష్టమువచ్చినట్లు పెండ్లికిచ్చుచు, పెండ్లికితీసుకొనుచు జీవించుచుండేవారు. వీరి మధ్యలో నోవా దేవుని భయముగలవానిగాను, నీతిమంతునిగాను మెలకువగలవానిగాను ఉండి, తనను తన కుటుంబమును కాపాడుచువచ్చారు.

ఇంకా ఈనాడు సామాజిక మధ్యమాలలో ఎక్కువగా ప్రాకుతున్న విషయము ఒకటి LGBTQ. యేసుని రాకడకు



ముందుగా జరిగే సూచనలలో ఇదికూడ ఒకటి, “నోవహు దినములు ఏలాగుండెనో మనుష్యకుమారుని రాకడయును అలాగే ఉండును.” (మత్తయి.. 24:37). లోకములో ఏదో ఒక మూలలో సంవత్సరమునకు ఒకసారి తమను వేరొకరికోసము చూపించుకొని ఉన్నవారు ఈ రోజు చాలా బహిరంగముగా మనము నివసించే ఇండియాలోను, చెన్నై, కోవయ్ వంటి పెద్ద నగరములలోను బహిరంగముగా తమ్మును పరిచయం చేసుకుంటున్నారు. వీటన్నింటికి పైగా న్యాయస్థానం, ఒక పురుషుడు పురుషుడిని, ఒక స్త్రీ స్త్రీని వివాహము చేసుకొనవచ్చును, ఇది ఒకమనిషి యొక్క వ్యక్తిగతమునకు సంబందించినది అని చెప్పే స్థాయికి ఈనాడు కాలం మారిపోయింది.

ఇటువంటి ప్రజల మధ్యలో నివసించే మీరు నోవావలె మెలకువగా ఉండి దేవునియొక్క కృపను కాచుకొని యేసుని రాకడకు సిద్ధముగానుండండి. వేరేవారిని కూడా సిద్ధపరచండి.

**నాకు ప్రియమైన యవ్వనస్థులారా! మీరు ఇష్టపడినను ఇష్టపడకపోయినను ప్రభువైన యేసుక్రీస్తు ఈ భూమికి త్వరలో రాబోవుచున్నాడు. ఆయన రాకడకు ముందుగా ఈ భూమిలో ఏమేమి సంభవించును అని సూచనగా చెప్పారో, అవి అంతట మనలను చుట్టి త్వరగా నెరవేరుచున్నది కాబట్టి “కావున ఏ దినమున మీ ప్రభువు వచ్చునో మీకు తెలియదు గనుక మెలకువగానుండుడి”. (మత్తయి. 24:42). యేసుని రాకడకు మిమ్మును పరిశుద్ధపరచి సిద్ధపరచుకొనండి.**





# బలహీనతలు VS బలములు

కాబోయే సాధకులకు నాయొక్క ప్రియమైన శుభములు! మనిషిగా జన్మించిన ప్రతిఒక్కరి జీవితములోను ఏదో ఒక లోటు ఉంటూనే ఉంటూనేయున్నది. ఉదాహరణకు శరీరములోనో, లేదా మనయొక్క మనస్సులోనో, ఏదో ఒకదానిలో లోటూ ఉన్నది. మనయొద్ద గల లోపాలను పెద్దదిగా తలంచినట్లయితే మనవల్ల సాధించలేము. ఈ రోజు సాధకులుగా ఉన్న ప్రతిఒక్కరు వారిలోనుండిన లోపాలను బలహీనతగా చూడకుండా, సాధించే ఉత్ప్రేరకాలుగా చూసినందువల్ల విజయమును పొందుకొనియున్నారు. దీనిని చదివే ప్రతిఒక్కరి లోపములను సాధించే ఉత్ప్రేరకాలుగా మార్చుటకు ఒక సాధకుని జీవిత ప్రయాణము మీకొరకు!

మైకెల్ పెడ్వెల్ప్స్ (Michael Fred Phelps) అమెరికా దేశములో జన్మించారు. సంతోషకరమైన కుటుంబములో చాలా సంతోషముగా జీవించుచుండెను. చిన్నవయస్సులో చలాకిగా ఉండిన పెడ్వెల్ప్స్ చదువులో మాత్రము ఏకాగ్రత నిలపలేకుండా ఉండేవారు. దీనిని గ్రహించిన పెడ్వెల్ప్స్ యొక్క తల్లిగారు వైద్యశాలకు తీసుకెళ్ళారు. పెడ్వెల్ప్స్ ను పరిశోదించి వైద్యుడు పెడ్వెల్ప్స్వొద్ధ, ఒక లోపము గలదానిని తెలుసుకొన్నారు. పెడ్వెల్ప్స్ ADHD అన్న ఏకాగ్రత నిలుపలేని రోగముతో బాధించపబడి యున్నారు. 5 నిమిషములుకూడ ఒక విషయముపైన ఏకాగ్రత నిలుపలేకుండా ఉండేవారు. వైద్యులు ఈ రోగమునుండి స్వస్థత పొందుకొనుటకు మందులను వ్రాసి ఇవ్వడమే కాకుండా పెడ్వెల్ప్స్-ను ఈత కొట్టేవాటిలో పాలుపంచుకొనునట్లు చేయమని సలహాఇచ్చారు. దీని మధ్యలో పెడ్వెల్ప్స్ యొక్క కుటుంబము రెండుగా చీలింది. పెడ్వెల్ప్స్ తల్లివద్దకు చేరారు. ఈయన తల్లిగారు ఈత తర్ఫీదులో ఈయనను పాలుపంచుకొనునట్లు చేశారు.



చిన్నవాడైన పెడ్వెల్ప్స్, నీటిలో మొహమును ముంచుటకు బయపడినందువల్ల మొదట ఆకాశమువైపు చూస్తు ఈత కొట్టుటకు ప్రారంభించారు. తనయొక్క ఏకాగ్రతను పూర్తిగా ఈత సాధనలో పెట్టారు. ఇదే ఈయన జీవితముగా




మార్చింది. ప్రతిరోజు 6 గంటల సేపు, ఏడురోజులు నిర్విరామంగా సాధనలో పాలుపంచుకొంటు వచ్చారు. ఈయన యొక్క పట్టువదలని ప్రయత్నము ఈయనను ఒలింపిక్ పందెము వైపుగా తీసుకెళ్ళింది. తరువాత కొన్ని ఈత రకాలలో ప్రపంచ సాధనలను చేశారు. దగ్గరదగ్గర ఈయన సాధించిన పథకములలో ఎంచినట్లయితే 28. ఇందులో స్వర్ణ పథకములు మాత్రమే 23. ఈ రోజు ప్రపంచమే ఆశ్చర్యపడే విధంగా సాధించి యున్నారు. దీనిని చదివే

ప్రియమైన స్నేహితులారా, మీలో ఉండే లోపాలనే గురించే మాట్లాడి మాట్లాడి ఓడిపోకండి. వారివద్ద గల లోపాలను బలముగా మార్చుకొనువాడే సాధకుడు. మీవల్ల ఎందుకు సాధించుటకవ్వదు? మీవల్ల అవుతుంది. మీ లోపాలను చూడకండి. అవుతుంది మిమ్మును నమ్ముకొనండి, లోపాలను బలముగా మారుతుంది. మీ జీవితముకూడా అనేకులకు ఆశీర్వాదముగా మారుతుంది.





యేసు విడిపించుచున్నాడు **ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!**

**హైదరాబాద్ లో**

World Revival Prayer Centre
No. 6-3-1090/C/4, Rajbhavan Road,
Somajiguda, Hyderabad - 500 082.

Ph: 040-4202 4222 / 81060 72222 / 73309 72020

**చిత్తూరులో**

World Revival Prayer Centre
D.No. 2-1016, 1st Floor, Kamlambal Street,
Readspet, Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.

Ph: 94877 34603.

Timing: 9:00 A.M. to 7:00 P.M.

దేశం కొరకు ప్రార్థన చేయండి, అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.

మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు, **సహో. మోహన్ సి లాజరస్**






## మారుమనస్సుపొందితే

# జీవితము నిర్మించబడుతుంది!



“సర్వశక్తునివైపు నీవు తిరిగినయెడల నీ గుడారములలోనుండి దుర్మార్గమును దూరముగా తొలగించినయెడల నీవు అభివృద్ధి పొందెదవు.” (యోబు 22:23).

మీ జీవితములో, మీ కుటుంబములో, మీ ఉద్యోగములో, మీ వృత్తిలో ఒక విషయములో బాదింపబడినందువల్ల, “మరల నేను లేవనవుతుందా? మరల ఆశీర్వాదముగా ఉండనవుతుందా? ఇలా నా జీవితము ముక్కలయిపోయిందే” అని మీరు కలతతోనిలబడవచ్చు. మీరు మారుమనస్సుపొందినట్లయితే మరల అభివృద్ధిపొందెదరు అని ప్రభువు చెప్పుచున్నారు.

దేనిని కోల్పోయి కూర్చొనియున్నారు? శారీరక స్వస్థతను కోల్పోయి, ఆశీర్వాదమును కోల్పోయి, కుటుంబ బందాలను కోల్పోయి, నమ్మకము కోల్పోయి, చాలా సమస్యలు పోరాటములకు మధ్యలో, నష్టములకు మధ్యలో ఉండవచ్చును. నీవు మారుమనస్సు పొందినట్లయితే మరల నిన్ను అభివృద్ధిచేసెదరు, నీవు మారుమనస్సు పొందినట్లయితే నీ కుటుంబ జీవితము మరల అభివృద్ధిచేయబడుతుంది, నీవు మారుమనస్సు పొందినట్లయితే నీ వ్యాపారము మరల అభివృద్ధిచేయబడుతుంది, నీవు మారు మనస్సు పొందినట్లయితే నీ జీవితము అభివృద్ధిచేయబడుతుంది అని ప్రభువు యేసు మీకు చెప్పుచున్నారు. మీరు



మారుమనస్సు పొందుకొనవలసిన ఏదో ఒక విషయము మీ జీవితములో ఉన్నది. యేసునివైపుకు మారుమనస్సు పొందండి. తప్పుడు నమ్మకాలను వదలి జీవముగల దేవునికి నేరుగా తిరగండి. పాప మార్గములను వదలి పరిశుద్ధతకలిగిన ప్రభువు వైపుకు తిరగండి. మీ యొక్క దగ్గర మార్గాలను వదలి దేవునిని పూర్ణమనస్సుతో ప్రభువుకు నేరుగా తిరగండి, మీ యొక్క మార్గములు మరల అభివృద్ధిచేయబడుతుంది. మీ కొరకు ఆయన పరితపించుచున్నాడు. మీ మీద ప్రేమ ఉంచుటచేతనే ఈ మాటల ద్వారా మీతో మాట్లాడుచున్నాడు. మారుమనస్సు పొందునప్పుడు మరల మీరు నిర్మించబడెదరు. యవ్వనస్థుడా! నీ జీవితమును ఆలోచించి చూడు. నీ యొక్క జీవితమును గురించి ఆలోచించి చూడు. తప్పుడైన ఒక మార్గములో, తప్పుడైన ఒక స్థలమునకు వైపుగా నీవు పరుగెత్తుచున్నాను. నీవు మారుమనస్సు పొందవలెనని ప్రభువు నీతో మాట్లాడుచున్నారు.

చెన్నైలో ECI సంఘమునకు చెందిన ఒక యవ్వనస్థుని తల్లిదండ్రులు రక్షింపబడియున్నారు. తండ్రిగారి

క్రమశిక్షణ నిమిత్తము ఆలయమునకు వచ్చి వెనుక కూర్చొనువాడు. పాట, ఆరాధన, ప్రసంగ సమయములో ఇతడు 'ఎప్పుడు ముగియును' అని వేచియుండేవాడు. ఆలయము ముగిసిన వెంటనే ఆలయమును వదిలి కొంచెం దూరము బయట వచ్చి ఒక చెక్క అంగడిలో సిగరెట్టు తీసుకొని కాల్చుకొని అలాగే నడిచేవాడు. ప్రభువుకు ఆయనకు ఎటువంటి సంబంధము లేదు. 12వ తరగతి చదివి ముగించి, పై చదువులు చదవవలెనని చెప్పాడు. అందుకు అతని తండ్రి, పాఠశాల చదువుచున్నప్పుడే నీవు దేవునికి బయపడేదిలేదు; దుర్మార్గముగా తిరుగుచున్నావు, నిన్ను కళాశాలలో చదివించినట్లయితే అంతే, నిన్ను చదివించుటకు నావద్ద డబ్బులు లేవు, కాబట్టి ఏదైన పనికి వెళ్ళుమని చెప్పారు. అతడు ఒక వర్కు షాపులో పనిచేసాడు. కాని తండ్రిగారి ఆజ్ఞప్రకారము తప్పకుండా ఆలయమునకు వచ్చేవాడు. అతని యొక్క జీవితములో ప్రశాంతతలేదు, సమాదానము లేదు, ఎక్కువగా చదువులేదు, ఇంకా భవిష్యత్తు ఎలాగుండబోతుంది? నా జీవితము నిర్మించబడలేదు! యవ్వనవయస్సులో ఈ పరిస్థితికి వచ్చేశానే అని కలతతో నిలబడ్డాడు.

అలవాటు ప్రకారం ఆరోజు ఆలయమునకు వెళ్లి ఊరికే కూర్చుండియున్నాడు. ఆరోజు వచ్చియున్న ప్రసంగీకులు, యోబు 22:22,23వ వాక్యములను చెప్పి ప్రసంగించారు. నీవు మారుమనస్సు పొందినట్లయితే నీవు అభివృద్ధిపొందెదవు. నీవు మారుమనస్సు పొందినట్లయితే నీవు జీవితమును యేసు నిర్మించి అభివృద్ధిపరచును. ఆ మాటలను నేరుగా అతనితో మాట్లాడినట్లుండెను. 'యవ్వనస్థుడా, నీవు మారుమనస్సుపొందినట్లయితే ప్రభువు నీ జీవితమును నిర్మించి అభివృద్ధిపరచును'. ఆ మాటలు ఆయన హృదయములో చొచ్చుకొని పోయింది.

ప్రభువు తనతో మాట్లాడుటను గ్రహించాడ్డు. అంతవరకు తన తండ్రిగారికొరకు, పేరుకొరకు ఆలయమునకు వచ్చి వెళ్ళేవాడు, ఆరోజు



ఆ మాటలు అతనితో మాట్లాడినందువల్ల, 'ప్రభువా! నా యొక్క పాపపు మార్గములను వదలి నేను మారుమనస్సుపొందుచున్నాను, నా యవ్వనవయస్సులో అతిక్రమములను వదిలి నేను మారుమనస్సుపొందుచున్నాను' అని తన మార్గములను ప్రభువుకు అప్పగించుకొన్నాడు, మారుమనస్సుపొందాడు. ఆలయమును వదిలి బయటికి వచ్చినప్పుడు, యేసుకి తన మార్గములను అప్పగించుకొనినవానివలె వచ్చాడు. ప్రార్థించుటకు ప్రారంభించాడు. లేఖనములను ధ్యానించుటకు ప్రారంభించాడు. నిజముగా అతడు ప్రభువును పట్టుకొనినప్పుడు ప్రభువు అతనికి కనికరముచూపించారు.

తాను సంపాదించిన డబ్బును పెట్టి, సాయంత్ర సమయమున కంప్యూటర్ చదివాడు. అమెరికా వెళ్ళుటకు దేవుడు ఒక మార్గమును తెరిచారు. మంచి భార్య, మంచి పిల్లలు, మంచి కుటుంబమును ప్రభువు అనుగ్రహించారు. ఆ సహోదరుడు నాతో మాట్లాడునప్పుడు చెప్పిన ఒక విషయము, "ఆనాడు ఆలయములో, ప్రభువు ఈ వాక్యము ద్వారా నాతో మాట్లాడినప్పుడు, నా జీవితమును నేను అప్పగించుకొన్నాను.

12వ తరగతి మాత్రమే చదివిన నేను ఈ రోజు అమెరికా దేశములో ఉన్నటువంటి ప్రసిద్ధిగాంచిన పెద్ద విశ్వవిద్యాలయములో పనిచేయుచు వచ్చుచున్నాను. 12వ తరగతి మాత్రమే చదివిన నేను కొంచెం కంప్యూటర్ కోర్సు చదివినందువల్ల పెద్ద ఉద్యోగము దొరికినది. ఈనాడు ఉచితముగా అదే విశ్వవిద్యాలయములో డిగ్రీ చదివి ముగించుటకు ప్రభువు నాకు సహాయము చేశారు. నన్ను నిర్మించి అభివృద్ధి చేసియున్నారు. నా జీవితము అంతే అని తలంచుకొనుచున్నాను. ఈనాడు ఈ దేశములో తీసుకొనివచ్చి హెచ్చింపబడిన స్థలములో ప్రభువు ఉంచియున్నారు" అన్నారు. మారుమనస్సు పొందినట్లయితే మీరు అభివృద్ధిపొందెదరు.

**యవ్వనస్థుడా! నీ యొక్క పాప మార్గములను వదిలి, దుర్మార్గమైన మార్గములను వదిలి, దగ్గర మార్గములను వదిలి, తప్పుడు స్నేహితులతో నడిచే మార్గములను వదిలి, నీవు దేవుని వైపుగ తిరిగినట్లయితే నీ జీవితము అభివృద్ధిచెందుతుంది అని ప్రభువు వాగ్దానము చేయుచున్నాడు.**

# మెలకువకలిగినవారు....

## అయిదుగురు కన్యకలు!



పదిమంది కన్యకల చేతిలో దీపములు ఉండెను. కాని బుద్ధికలిగిన వారి చేతిలో దీపముతో తమయొక్క దారి ప్రయాణమునకు ఎంత నూనె అవసరమో తెలుసుకొని, అవసరమైన నూనెను సిద్ధముగా తీసుకొని వెళ్ళారు. బుద్ధిలేనివారు సిద్ధపడకుండా ఉన్నారు. పెండ్లికుమారుడు వచ్చుటకు ఆలస్యమయ్యింది, పదిమంది నిద్రతో ఉన్నారు. అకస్మాత్తుగా పెండ్లికుమారుడు వచ్చినప్పుడు పదిమంది దీపములను సిద్ధపరచారు. బుద్ధికలిగినవారి దీపము మండి ప్రకాశించింది. బుద్ధిలేనివారి దీపము ఆరిపోయింది. కాబట్టి బుద్ధికలిగినవారివద్ద రాత్రి అయ్యేకొద్ది నూనె అడిగారు. "..... మాకును మీకును ఇది చాలదేమో, మీరు అమ్మువారియొద్దకు పోయి కొనుక్కొనుడని చెప్పిరి." (మత్తయి 25:9). పెండ్లికుమారుడు వచ్చారు, బుద్ధికలిగిన అయిదు మంది కన్యకలు పెండ్లికుమారుడుతో పెండ్లి ఇంటికి ప్రవేశించారు. వెంటనే తలుపు వేయబడింది. బుద్ధిలేనివారు వచ్చి తలుపు తట్టారు. పెండ్లికుమారుడు తలుపు తెరచి నేను మిమ్మును ఎరుగను అని చెప్పారు. మిగతా 5 కన్యకలు వలె సిద్ధముగా వచ్చియుండినట్లయితే పెండ్లికుమారుడితో ప్రవేశించే అవకాశము కలిగియుండెది. (చదువుము: మత్తయి 25:1-13)

**ప్రియమైన యవ్వనస్థులారా! మనుష్యకుమారుడు వచ్చేరోజు మనకు తెలియనందువల్ల బుద్ధికలిగిన కన్యకలవలె ఎల్లప్పుడు మెలకువతో ఉండవలెను. ఈ అంత్యదినాలలో అన్ని సిద్ధముతోను, మీ దేవుడిని కలుసుకొనుటకు మెలకువగాఉండండి?**

గెత్సెమెనె తోటలో ప్రభువు దుఃఖము, వ్యాకులతకలిగినవాడివలె ఉన్నారు. పేతురు, యాకోబు, యోహానును చూసి మీరు శోధనలోనికితేబడకుండునట్లు మెలకువగా ఉండి ప్రార్థించండి. (మత్తయి. 26:41) అని యేసు క్రీస్తు చెప్పారు. శిష్యులకు శోధన రాబోవుటను ఎరిగి యేసు క్రీస్తు, శోధననుండి తప్పించుకొనుటకు మెలకువగా ఉండి ప్రార్థించుట ఒక్కటే మార్గమని ప్రార్థించమని చెప్పారు. కాని వారు ప్రార్థనకు బదులుగా నిద్రపోయారు. శోధన వచ్చినవెంటనే పేతురు ఒక సైనికుడి చెవ్వులను నరికాడు. మెలకువగా ఉండి ప్రార్థన చెయ్యనందువల్ల, పాపములో పడ్డాడు. యేసును త్రోసివేసాడు. కాని మెలకువగా ఉండి ప్రార్థన చేసిన యేసుక్రీస్తు దేవుని బలముతో నిండియున్నారు. ఆయనను పట్టుకొనుటకు వచ్చిన యుద్ధ సైనికులు ఆయనయొక్క బలమునకు ముందుగా నిలబడలేక క్రింద పడ్డారు (యోహాను 18:6). యేసు క్రీస్తు చాలా నిజాయితితో, ప్రేమతో నడుచుకొన్నారు. దేవుడు మనలను కూడా శోధనకొరకు సిద్ధపరచుటకు ఇష్టపడుచున్నారు. శోధన జయించుటకు జయించుటకు ప్రార్థన చాలా అవసరము, దేవుని బలములేకుండా మనము జయించలేము.

**ప్రియమైన యవ్వనస్థులారా! యేసు చాలా రకాలుగా హెచ్చరించి కూడా, శిష్యులను వలె ప్రార్థనను నిర్లక్ష్యముచేసి, దేవుని స్వరమును నిరాకరించి శోధనలో పడిపోవుచున్నాము. కాబట్టి యేసు వలె మెలకువగా ఉండి ప్రార్థించేవారిగ మారుటకు అప్పగించుకొనెదరా?**

## యేసు క్రీస్తు!



# మెలకువలేనివారు...

## పేతురు!



యేసు ఖైది చేయబడినప్పుడు ఒక సంఘటన జరిగింది. యుదా ఇస్కరియోతు యేసు ప్రభువును చూపించేశాడు. యుద్ధ సైనికులు ఆయనను చేతులు వేసి పట్టుకొన్నారు. పేతురు తన సంచిలోని సొరుగులో ఉండిన తన కత్తిని తీసి మల్కూస్ అనేవాని ఒక చెవిని నరికాడు. క్రింద పడిన చెవిని తీసి యేసు అతికించారు. కత్తిని సొరుగులో పెట్టమని, దానిని తీసేవారు దానిద్వారానే మరణిస్తారని చెప్పారు. పేతురు యొక్క క్షణికావేశమువలన ఫలితము తనను పిరికివాని స్థానమునకు నడిపించింది. పేతురు యేసును వెంబడించి ప్రధానయాజకుని ఇంటి వరకు వెళ్ళాడు. యోహానువలె యేసుతో ఉండుటకు వేడుకొన్నవాడు, బయట నిలబడి కూటములో ఒకడిగా నిలబడి, యేసును మూడు సార్లు నిరాకరించాడు, ప్రమాణముచేయుటకు కూడ ప్రారంభించాడు. వెంటనే కోడి రెండవసారి కూసింది. కోడి రెండు సార్లు కూయుటకు మునుపే నీవు నన్ను ఎరుగనని ముమ్మారులు చెప్పెదవని యేసు తనతో చెప్పినమాటను పేతురు గుర్తుకు తెచ్చుకొని చాలా ఏడ్చాడు. యేసుని సిలువ మరణము, తనయొక్క చివరి నిరాకరింపు పేతురును చాలా బాదించింది. మనస్సునొచ్చుకొని ఏడ్చి వేడుకొనుటవలన పాపము తొలది శుద్ధపరచబడ్డాడు. (మత్తయి 26:47-58).

**ప్రియమైన యవ్వనస్థులారా! శోధనవచ్చుచున్నది అని హెచ్చరించి, ప్రార్థించమని చెప్పినప్పుడు, మెలకువగా ఉండకుండ నిద్రపోయిన పేతురును సాతాను వంచించి. పాపము చేయుటకు ప్రేరేపించాడు. కాబట్టి మెలకువగాఉండండి!**

సమ్సోను అనబడే యవ్వనస్థుడు మిక్కిలి బలవంతుడుగా ఉన్నాడు. మీదికి వచ్చిన సింహము యొక్క నోటిని పట్టుకొని వట్టిచేతులతోనే రెండుగా చీల్చివేసాడు. తనను ఎదుర్కొనుటకు వచ్చిన 3000 ఫిలిష్తీయులను నాశనంచేశాడు. ఏనుగులతోకూడ పగులగొట్టలేని కోట తలుపులను పెరికి తన భుజములమీద మోసుకొని పోయాడు. చేతులు, కాళ్లను కట్టివేసి లొంగిపోమన్నప్పుడు, సమ్సోను ఒకఒక్కసారు విదిలించినప్పుడు అగ్గి తగిలిన నూలు వలె బలముగా కట్టినత్రాళ్లు తెగి క్రింద పడింది. అటువంటి బలశాలియైనటువంటి సమ్సోను దెలీలా అనబడే స్త్రీని ఇష్టపడ్డాడు. దీనిని తెలుసుకొన్న ఫిలిష్తీయులు "అతనికి ఎలా ఇంత బలము, వీరము వచ్చింది అని అతనియొద్ద విచారించి మా వద్ద చెప్పుము" అని చెప్పియున్నారు. సమ్సోను తనయొక్క బలమునకు సంబందించిన రహస్యమును దెలీలా ఎంత అడిగిన మొదట చెప్పలేదు. కాని ఒక దశలో నేను ఒక నాజీరు చేయబడినవాడిని, అందువల్ల నా తలవెంట్రుకలను ఇంతవరకు కత్తిరించిందే లేదు, వెంట్రుకలను కత్తిరించినట్లయితే నాయొక్క బలమంతా వెళ్ళిపోతుంది అని తన రహస్యమును చెప్పివేశాడు. వెంటనే దెలీలా అతనిని తనయొక్క ఒడిలో నిద్రపుచ్చు అతనియొక్క తలవెంట్రుకలను కత్తిరించింది. అతడు నిద్రనుండి లేచుటకు, ఫిలిష్తీయులు వచ్చియున్నారు అని శబ్ధముతో పిలిచింది. శబ్దము విని లేచి చూసిన సమ్సోను తనయొక్క బలమంత పోయియుండుటను చూసాడు. దెలీలా తనకు ద్రోహము చేసినదానిని ఎరిగి చింతించాడు. (న్యాయాధిపతులు. 14-16 అధ్యాయములు)

**ప్రియమైన యవ్వనస్థులారా! నిద్రను ఇష్టపడి స్త్రీ ఒడిలో పడుకున్నందువలన దేవుడు అనుగ్రహించిన బలమును కోల్పోయాడు. అతడు మెలకువతో ఉండియుండినట్లయితే ఈ పరిస్థితి వచ్చియుండేదికాదు. కాబట్టి ఎల్లప్పుడు మెలకువతో ఉండండి!**

## సమ్సోను!





# పట్టాలు

## ఉజ్జీవ పందేము!

'పట్టాలు' అనే తదుపరి భాగము మూలముగ ప్రతినెల దేవునికొరకు పరిగెత్తినవారిని గురించి, మారథాను పరుగుపందెము వీరులగురించి చూస్తున్నాము. దేవుని సేవకుల తీవ్రమైన పరుగు దేవుని ప్రజలకు విడుదలను, ఆశీర్వాదమును ఇచ్చింది. ఈ అంత్యకాల ఉజ్జీవముకొరకు తెలుసుకొనబడిన మనద్వార అనేకులు విడుదలపొందుకొనుటకును, ఆశీర్వదించబడవలెనంటే మనము వేగముగా పరుగెత్తుటయు, కార్యాచరణకావించుటయు చేయవలెను. కాని కొన్ని సందర్భములలో సమస్యలు, పోరాటములు మరియు వెనుకబాటుతనములు మన పరుగును ఆటంకలిగిస్తున్నది. అదిమాత్రమేకాకుండా తప్పుడైన మార్గములో పరిగెత్త చేయుచున్నది. ఈ ఆటంకములను దాటుకొని, ఉజ్జీవములో దేవునికొరకు ఎలా పరుగెత్తుట అనునది చూద్దాము.

కెన్యా దేశమునకు చెందిన మారథాన్ పరుగుపందెము వీరుడు ఎలియూట్ సిబ్సోకే, 2004వ సంవత్సరము మొదలుకొని మారథాన్ పోటీలలో పాలుపంచుకొని వచ్చెను. కాని 2016వ సంవత్సరము వరకు పెద్దగా ఎటువంటి సాధన చేయలేదు. 2016వ సంవత్సరము మరియు 2021వ సంవత్సరములలో జరిగిన ఒలింపిక్ పోటీలలో వరుసగా స్వర్ణమును జయించి ప్రపంచ చరిత్ర సృష్టించారు. దీనిని 24, 25 సంవత్సరముల పరుగుపందెముల వీరుడు చేసిఉంటే ఎవ్వరు ఆశ్చర్యపడేవారుకాదు. కాని సిబ్సోకే వయస్సు 36వ వయస్సులో ఈ సాధనను చేసి, చాలామంది ఆశ్చర్యాన్నికి గురిచేసి. చాలమట్టుకు మారథాన్ వీరులు 34-36 వయస్సులో విశ్రాంతి తీసుకొన్నారు. కాని సిబ్సోకే 2019వ సంవత్సరములో, తనయొక్క 34వ సంవత్సరములో 42.5 కి.మీటరు దూర మారథానును 2 గంటల సమయములలోగ పరిగెత్తాడు. మారథాను చరిత్రలోనే ఇంతవరకు ఎవరు ఇటువంటి సాధనను చేసిందే లేదు. సిబ్సోకే తనయొక్క వయస్సును, మునుపటి ఓటములను చూసి, దీనికి పైన మనము ఏమి సాధించబోతాము అని తలంచి, కఠినముగ శ్రమించకుండ ఉండినట్లయితే ఇటువంటి మహత్తయిన సాధనను సృష్టించేవాడు కాదు.




ఎలియూట్ సిబ్సోకే గురించి చదివినపుడు లేఖనములో దేవునికొరకు పెద్ద కార్యాలను చేసిన, ప్రపంచములో అన్ని ఖండాలకు సువార్త వెలుగును ప్రసంగించిన అపోస్తలుడైన పౌలు మాత్రమే మనకు గుర్తుకు వచ్చుచున్నాడు. యేసుని గూర్చి చెప్పినవారిని కఠినముగా ఎదిరించి, చెరలోవేసిన పౌలు రక్షించబడిన తరువాత, ఎంత తీవ్రముగా యేసును ప్రకటించుటకు కష్టపడ్డారు అనునది మనకు తెలియును, అందుకు కారణము ఏమి అని చూద్దాం.

## క్రీస్తు ప్రేమ బలవంతము చేయుచున్నది

"క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది;...." (2 కొరింథీ. 5:14) అని పౌలు చెప్పుచున్నారు, ఉపద్రవములను ఎదుర్కొనినను, ఒక్కరోజు కూడ పరిచర్యను, ఒక్కరోజు కూడ పరిచర్యను వదిలి వెనుతిరుగకుండా, సోలిపోవుటయే లేదు. అందుకు ప్రధానమైన కారణము యేసు పైన ఆయన ఉంచుకొన్న ప్రేమ. "క్రీస్తు ప్రేమను వదిలి నన్ను ఏది వేరు చేయలేదని నిశ్చయించుకొనియున్నాను" (రోమా 8:37-39) అని వ్రాసియున్నారు. పౌలు యేసుకొరకు విజయవంతముగా పరిగెత్తి ముగించుటకు ముఖ్యమైన కారణము యేసుపైన ఆయన ఉంచుకొనియున్న ప్రేమ. ఈ రోజు యేసు కొరకు మనము లేచి ప్రకాశించలేకుండా, ఆయన కొరకు పరుగెత్తలేకుండా మూలుగుచున్నందుకు యేసు పైన ఉంచుకొనియున్న ప్రేమ దూరముగా ఉండుటయే కారణం. యేసుని ప్రేమ నింపని హృదయమును లోక ప్రేమ మాత్రము మరియు ఐహికకార్యములు నింపివేయును. ఈ అంత్యకాలములో ప్రకాశించవలెనంటే యేసుని ప్రేమలో నింపబడుట అవసరము.

## సువార్త కొరకైన వైరాగ్యము

అపోస్తలులకార్యములు 2వ అధ్యాయములో ప్రారంభించబడిన ఉజ్జీవము తీవ్రముగా విస్తారమగుచుండెను. కాని అన్యజనులకు (యూదులుకానివారు) సువార్త ఇంకా చేరలేదు. పౌలు అన్యజనులకు సువార్తను ప్రకటించుటకు తెలుసుకొనబడినందున, ఆయన తీవ్రముగా సువార్తను ప్రకటించుటకు ప్రారంభించెను. ఎన్నో ఇక్కట్లు, పోరాటములు, మనుష్యుల ద్వారా వచ్చు వ్యతిరేకతల మధ్యలోను



సాతాను చేత పట్టబడి చిక్కుకొనియుండిన ప్రజలను కాపాడవలెనని కోరిక, ధృడసంకల్పము పౌలును కూర్చొనుటకు వదలలేక పరిగెత్తించింది. అనేక పట్టణాలలో వ్యతిరేకతలు, ఆపదలు వస్తుంది అని తెలిసికూడ తెగించి సువార్తను ప్రకటించుటకు బయలువెళ్లెను. ఈ రోజు చిన్న సమస్యలు, పోరాటములు, వ్యతిరేకతలు చూసి మనము సోలిపోవుచున్నాము, మూర్చిల్లిపోవుచున్నాము, కాని పౌలు ప్రభువుకొరకు చూపిన వైరాక్యము, చివరి వరకు దేవునికొరకు ఆయన పరిగెత్తునట్లు చేసింది. ఈ రోజు మనము అటువంటి ధృఢసంకల్పముతో నింపబడినప్పుడు, దేవునికొరకు పెద్ద కార్యమును చేయనవుతుంది.

ప్రియమైన యవ్వనస్తులారా, 2000 సంవత్సరములకు ముందు జీవించిన పౌలుగారే సువార్తను ప్రకటంచుటకు తీవ్రముగా కష్టపడ్డారు అనేటప్పుడు, ఈ అంత్యకాలములో జీవించుచున్న మనము ఎంత తీవ్రముగా శ్రమించవలెను అనునది ఆలోచించి చూడండి! వసతులు, సౌకర్యాలు లేని ఆ కాలములో ఆ కాలక్రమములో పౌలు అంతగా సువార్తను ప్రకటించియున్నారు. కాని ఈ రోజు ఇంత వసతులు, సౌకర్యాలు ఉండికూడ సువార్తను ప్రకటించకుండా ఉండాము. రాబోవు అంత్యకాల ఉజ్జీవములో యేసుని ప్రేమలోను, ధృఢసంకల్పముతోను నింపబడి శ్రమించే పౌలులు లేవవలెను అని యేసు వేచియున్నారు. ఈ రోజు ఆయన శబ్దమును విని, యేసుకొరకు శ్రమించుటకు, నశించిపోవుచున్న ప్రజలను కాపాడునట్లు నీ జీవితమును యేసుకి ఇస్తావా?

**తరువాత అతడు ఆహారము పుచ్చుకొని బలపడెను. సౌలు దమస్కులోనున్న శిష్యులతోకూడ కొన్ని దినములుండెను. వెంటనే సమాజమందిరములలో యేసే దేవుని కుమారుడని ఆయనను గూర్చి ప్రకటించెను. (అపోస్తలులు 9:19,20)**

# ప్రార్థించే హస్తముతో

## ఆగష్టు 2023

1 . రైల్వేశాఖలో పనిచేసే 14 లక్షల ఉద్యోగస్థుల భద్రతకొరకు, జ్ఞానముకొరకు ప్రార్థించుదాం.

2. రైల్వేశాఖ మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్ గారు మంచి జ్ఞానముతో ఈ శాఖను నడిపించుటకు ప్రార్థించుదాం.

3. రైల్ దుర్ఘటనలు ఏర్పడకుండా ఆటంకపరచబడవలెను, రైల్వేశాఖ మంచి పద్ధతిలో పరామర్శించబడుటకు ప్రార్థించుదాం.

4. ఇండియాలో ప్రతిరోజు వేలకొలది రైలులు ప్రయాణము చేయుచున్నది, కోట్లకొలది ప్రయాణికుల భద్రతకొరకు ప్రార్థించండి.

5. రైల్వేశాఖలో ఖాళీలు భర్తీచేయబడవలెను, అర్హతకలిగిన వారిని ఉద్యోగములో సరైన పద్ధతిలో భర్తీచేయుటకు ప్రభుత్వము చర్య తీసుకొనునట్లు ప్రార్థించండి.

6. ఉత్తర భారతదేశములో వేడి తాకిడివలన 100కు పైబడినవారు ప్రాణాలుకోల్పోయారు. వేడి తాకిడి తగ్గించబడుటకు, మరణములు సంభవించబడకుండునట్లు ప్రార్థించండి.

7. జ్వరము మరియు ఊపిరి ఆడకపోవడమువలన బాధించబడిన ప్రజలు త్వరగా స్వస్థతపొందుకొనునట్లు ప్రార్థించండి.

8. వర్షము లేనందువల్ల వ్యవసాయము నష్టముకలుగకుండా తగిన సమయములో వర్షము కురియునట్లు, వ్యవసాయము చేయునట్లు ప్రార్థించండి.

9. వ్యవసాయమును వృత్తిగా చేసికొనియున్న ప్రజలు వేడిద్వారానో, వర్షముద్వారానో బాదింపపడకుండా, మంచి వాతావరణము ఏర్పడునట్లు ప్రార్థించండి.

10. నీరు అడ్డంకులు లేకుండా, పరిశుభ్రమైన మంచినీరు దొరుకునట్లు ప్రార్థించండి.

11. ఇండియాలో 70% నీరు మనుష్యులు ఉపయోగించుటకు వీలు లేకుండా ఉన్నవి. కాబట్టి శుభ్రమైన నీరు దొరుకునట్లు ప్రార్థించండి.

12. మణిపూర్ రాష్ట్రములో జరిగిన హింసకారణముగా మరణముచెందిన కుటుంబస్థులకు ఆదరణ కొరకు ప్రార్థించండి.

13. హింసను ప్రేరేపించే సాతాను క్రియలు నశించునట్లు, హింసలు ఆపబడునట్లు ప్రార్థించండి.

14. నేలకూల్చబడిన సుమారు 315కు పైన ప్రార్థనమందిరాలు త్వరలో కట్టబడి ఆరాధన జరుగునట్లు ప్రార్థించండి.







15. సేవకులు మరియు విశ్వాసులు విశ్వాసములో బలపరచబడునట్లు, ప్రభువు యొక్క బలము మణిపూర్ రాష్ట్రములో బయలుపడునట్లు ప్రార్థించండి.

16. మణిపూర్ రాష్ట్రములో సమాదానముకొరకు, రక్షణకొరకు ప్రార్థించండి.

17. ఆదాయ పన్నులశాఖ అధికారి శ్రీ నితిన్ గుప్తా వారియొక్క భద్రతకొరకు, ఆ శాఖను ఆయన సక్రమంగా నడిపించుటకు దేవుని జ్ఞానము కలుగునట్లు ప్రార్థించండి.

18. ఆదాయ పన్నులశాఖలో పనిచేసే 46,000 ఉద్యోగస్తులు పైన దేవుని పాలన కలుగునట్లు ప్రార్థించండి.

19. ఆదాయ పన్నులశాఖ అధికారులు నీతి, నిజాయితిగాను పనిచేయుటకు ప్రార్థించండి.

20. ఆదాయ పన్నులశాఖలో కనబడే అవినీతులు పూర్తిగా అరికట్టుటకు ప్రార్థించండి.

21. ఇశ్రాయేలు దేశముయొక్క ఉజ్జీవముకొరకు, అక్కడ ఉండే 90.62 లక్షల మంది రక్షణకొరకు ప్రార్థించండి.

22. ఇశ్రాయేలు దేశముయొక్క అధ్యక్షుడు శ్రీ ఐజాక్ హెర్జోగ్, ప్రధానమంత్రి శ్రీ బెంజమిన్ నెతన్యాహు వీరిని దేవుడు ఉపయోగించునట్లు, కాపాడునట్లు ప్రార్థించండి.

23. ఇశ్రాయేలులో నివసించే యూదులు, ఇస్లామీయులు, డ్రుస్, అరబీయులు మరియు అర్మేనీయులు యేసును అంగీకరించుటకు ప్రార్థించండి.

24. ఇశ్రాయేలు దేశపు ప్రకృతి వనరులు, ఖనిజ వనరులు, నీటి స్థాయిలు మరియు వ్యవసాయము ఆశీర్వదించబడునట్లు ప్రార్థించండి.

25. ఇశ్రాయేలు దేశము పొరుగు దేశముల యొక్క తాకిడినుండి కాపాడబడునట్లు ప్రార్థించండి.

26. కుటుంబములలో, ప్రార్థనమందిరాలలో ఆత్మీయదేవుడు పోయబడునట్లు, ఉజ్జీవము కలుగునట్లు ప్రార్థించండి.

27. న్యాయశాఖలో ఉజ్జీవము కలుగునట్లు, న్యాయాధిపతులు, న్యాయవాదులు రక్షింపబడి, దేవునికి సాక్షిగా జీవించునట్లు ప్రార్థించండి.

28. పాఠశాల, కళాశాలలో చదువు విద్యార్థినీ, విద్యార్థులు, మధ్యలో ఉజ్జీవపు అల వీచునట్లు, ఉపాధ్యాయులమీద అగ్గి పోయబడునట్లు ప్రార్థించండి.

29. ఆర్థిక రంగమును అస్తవ్యస్తముచేసే దురాత్మలు కట్టబడునటు, ఆర్థికశాఖలో ఉజ్జీవపు అగ్గి వేయబడునట్లు ప్రార్థించండి.

30. రాజకీయాలలో దేవుని పాలన కలుగునట్లు, దేశమును పాలించేవారిని దేవుడు రక్షించునట్లు ప్రార్థించండి.










# Coffee with పాత్రికేయుడు



పరిశుద్ధ గ్రంథములో పేరు సూచించకుండా, తాను జన్మించిన దేశము పేరుమీద తెలియజేయబడిన ఇశ్రాయేలు దేశపు చిన్నఅమ్మాయి వయస్సులో చిన్నదిగా, బానిసగా చెరపట్టబడి యున్నను, సిరియా దేశపు సైన్యాధిపతియైన నయమాను అనే మహా పరాక్రమశాలియొక్క జీవితములో ఒక పెద్ద అద్భుతము జరుగుటకు కారకురాలిగ ఉన్న చిన్న అమ్మాయి! 2 రాజులు 5వ అధ్యయములో పొందుపరచబడిన ఈ చిన్నదానితో గల సంభాషణ యొక్క కల్పనా గాథను క్రింద చూద్దాం.

**పాత్రికేయులు:** వందనములు అమ్మా!

**చిన్న అమ్మాయి:** వందనములు.

**పాత్రి:** మీ గురించి కొంచెం చెప్పండి?

**చి. అ.:** నేను ఇశ్రాయేలు దేశములో జన్మించినదానిని. మా దేశము పాలు, తేనెలు ప్రవహించే సమృద్ధికలిగిన దేశము. ప్రభువును దేవునిగా చేసికొనిన భక్తిగల జనులు నివసించే దేశము. ఈ దేశమునుండి నేను చెరపట్టబడి సిరియా దేశమునకు తీసుకెళ్ళబడ్డాను.

**పాత్రి:** మీ తల్లిదండ్రుల గురించి చెప్పుటకు అవుతుందా?

**చి. అ.:** నా తల్లిదండ్రులు, దేవుడైన ప్రభువు వద్ద పూర్ణ మనస్సుతో, పూర్ణ



బలముతో, పూర్ణ ఆత్మతో ప్రేమను చూపేవారు. దేవుని యొక్క ఆజ్ఞలను హృదయములో ఉంచుకొని తాము గైకొనునది మాత్రమె కాకుండా పిల్లలైన మాకును చక్కగా బోదించారు. అదిమాత్రమే కాకుండా మా ఇంట్లో మేము కూర్చునేటప్పుడు, నడిచేటప్పుడు, పండుకొనునప్పుడు, లేచునప్పుడు దేవునియొక్క ఆజ్ఞలను గురించే మాట్లాడేవారు. వాటిని మా ఇంటి గోడలమీద, వాకిలిమీద వ్రాసి యుంచేవారు. ఈ స్థాయికి నా తల్లిదండ్రులు దేవునియెడల భక్తిగలవారు.

**పాత్రి:** ఇటువంటి దేవుని భక్తిగల తల్లిదండ్రుల పెంపకములోనే ఒక దేశముపూర్తిగా దేవుని నామమును తెలుసుకొనుటకు, మహిమపరచుటకు మీరు కారణముగా ఉన్నారు అని గ్రహించుచున్నాను. సరే, మీరు మీ యజమానుని ప్రవక్తవద్దకు ఎందుకు వెళ్ళమన్నారు?

**చి. అ.:** ముందుకాలములో ఇశ్రాయేలులో ప్రతిఒక్కరు దేవునివద్దకు విచారించ వలెనంటే,

ప్రవక్తవద్దకు మాత్రమే వెళ్ళేవారు. సమరయలోగల ఎలిషా ప్రవక్త ఇనుముని తేలునట్లు చేయుట, చెడి పోయిన నీటిని ఆరోగ్యమైనదిగా మార్చుట, షూనేమీయురాలి కుమారుడిని ప్రాణములతో లేపుట వంటి ఇంకా చాలా అద్భుతములను చేసినవ్యక్తి. కాబట్టి ఆయనయొద్దకు వెళ్ళినట్లయితే, నా యజమానునికి స్వస్థత లభించును అని తలంచి ఆయనను ప్రవక్త వద్ధకు వెళ్లమన్నాను.



**పాత్రి:** మిమ్మును చెరపట్టినవారి మీద మీకు కోపమో, విచారము లేదా?

**చి. అ.:** మొదటగా నన్ను చెరపట్టినవారి మీద భయము విచారము ఉన్నింది. నన్ను ఇంట్లో వదలమని ఎంతో బ్రతిమాలుకొనికూడ అది వారి చెవిలో పడలేదు. యుద్ధ వీరులయొక్క బలముముందర నా యొక్క కోపమో ఎటువంటి ప్రయత్నమో పనికి రాదు అనునది గ్రహించి నెమ్మదిగానే ఉన్నాను. కాని నా యజమానునియొక్క ఇంట్లో వారు కష్టపెట్టునప్పుడు 'వేదనపడని' అని నా వల్ల వదలలేకపోయాను. కీడు చేసెవారికి కూడ మంచి చేయుట దేవునియొక్క సిద్ధాంతము కదా? నా యజమానుడయినటువంటి నయమాను. ఆయన కుష్టరోగమునుండి స్వస్థత పొందుకొనుటకు నా హృదయము కోరుకొనింది. కాబట్టి మా దేశములో ప్రవక్త అయినటువంటి ఎలీషా వద్దకు వెళ్ళమని చెప్పాను. వారు కూడ చిన్న అమ్మాయి కదా అని నా యొక్క మాటను నిర్లక్ష్యము చేయలేదు. వెంటనే ఇశ్రాయేలు దేశమునకు బయలుదేరారు.

ప్రియమైన యవ్వన తమ్ముడా, చెల్లెలా! ప్రభువు యొక్క నామము చెప్పుటచేతను, చేతలచేతను తెలియజేయుటకు వయసో, సామర్థ్యమో అవసరములేదు అనునది ఈ చిన్న అమ్మాయి నిరూపించింది. మీరు కూడ 'వయస్సులేదు, వాగ్దాటితనములేదు, జ్ఞానములేదు, అది పరిచర్యచేసే వారి పని' అని కారణములు చెప్పకుండా, దొరికే ప్రతిసందర్భమును మీయొక్క మాటలను, చేతలచేతను మీకు మంచిది చేసేవారికి మాత్రమేకాదు, చెడు చేసెవారికి కూడ మిమ్మును ద్వేషించేవారికి కూడ ప్రభువు యొక్క నామమును, మహత్యమును ప్రకటిస్తారా?

**పాత్రి:** మీ యజమాను స్వస్థత పొందుకొని వచ్చిన తరువాత ఏమని గ్రహించారు?

**చి. అ.:** యజమానునియొక్క శరీరము పుండ్లచేత దుర్వాసనచేత ఉండుటను నేను చూసియున్నాను. ఆయన ఇశ్రాయేలు దేశమునుండి తిరిగి వచ్చినప్పుడు ఆయన శరీరము ఒక చిన్న బిడ్డయొక్క మాంసమువలె ఉండుటను చూసినపాపుడు చాలా అశ్చర్యముగాను, సంతోషముగా ఉన్నింది. ఇశ్రాయేలు దేవుడైన ప్రభువు ఎంత బలమైనవాడు అని తలంచి, తలంచి దేవునిని స్తుతించాను. 'ఇశ్రాయేలులో ఉన్న దేవునిని తప్ప భూమియందంతట వేరే దేవుడు లేడు' అని నా యజమానుడు చెప్పారు. మాత్రమే కాదు ఆయన ఇంకా దేవునికే కాకుండా, అన్య దేవతలకు సర్వాంగ దహనమును బలిని చెల్లించను అని చెప్పారు. ఈ మాటలను విన్నప్పుడు నేను పొందిన సంతోషమునకు హద్దే లేదు.



**పాత్రి:** ఈ చిన్న వయస్సులోనె మొత్తం సిరియా దేశమును ప్రభువుయొక్క నామము మీ ద్వారా తెలుసుకొనబడి మహిమపరచబడినది అని తెలిసి ప్రభువును స్తుతించుచున్నాను. వందనాలు సహోదరి!

**చి. అ.:** వందనాలు సెలవుతీసుకుంటున్నాను.

# దెబోరా

## చదువుము: న్యాయాధిపతులు 4 & 5 అధ్యాయములు

యెహోషువ తరువాత ఒత్నీయేలు, ఏహూదు, షమ్గరు, దెబోరా అని చాలా న్యాయాధిపతులను ప్రభువు అందించారు. గడచిన 3 నెలలుగా 3 న్యాయాధిపతులను గురించి చూసాము. ఈ నెల మొదటి మహిళా న్యాయాధిపతి, ప్రవక్తి అయిన దెబోరా గురించి చూడబోవుచున్నాము. దెబొరా అనేదానికి "తేనే టీగ" అని అర్ధము. లేఖనములో చెప్పబడిన ఒక మహిళా న్యాయాధిపతి ఈమే మాత్రమే.



### మంచివిషయాలు

- దేవుని యొక్క నడిపింపుదలను పొందుకొనినవారు.
- దేవుని యొక్క నడిపింపుదలకు వెంటవెంటనే లోబడినవారు.
- ప్రవచనము చెప్పుటమాత్రమే కాదు, యుద్ధమునకు వెళ్ళమని బారాకును ప్రోత్సహించినవారు.
- మహిళలు వెళ్లనటువంటి యుద్ధరంగమునకు విశ్వాసముతోను ధైర్యముతోను వెళ్ళారు.
- విజయము పొందినందువల్ల గర్వపడకుండా ప్రభువును మహిమ పరచారు.
- ఇశ్రాయేలు యొక్క తల్లి అని పేరు పొందినవారు.

### బలము మరియు సాధనలు:

- మధ్యవర్తిత్వము, సలహాదారు, న్యాయావాదము వంటి చాలా విశేషగుణములు వీరికి ఉండెను.
- నడిపించుటకు పిలుపు వచ్చినప్పుడు, ప్రణాళికను సిద్ధపరచుటకును, సలహాను ఇచ్చుటకు, బాధ్యతలను పంచి ఇచ్చుటకును తల్లిగా ఉండెను.
- ఇశ్రాయేలు యొక్క నాలుగవ న్యాయాధిపతి, మొదటి మహిళా న్యాయాధిపతి.
- ప్రవచన వరము యొక్క బలముతో పనిచేసెను.
- చాలా పాటలను వ్రాసారు.



పాత నిబంధన కాలమును ఒక మహిళా న్యాయాధిపతిగా ఉండుట అనేది సాధారణమైన విషయము కాదు. ఆ కాలములోనే ఒక మహిళా ప్రభువుకొరకు ప్రవక్తిగా ఉండేవారంటే ఈ కాలములో చాలా మంది మహిళలు లేవవచ్చునె! క్రైస్తవులు అనుటలో ప్రయోజనములేదు, క్రీస్తును కలిగియున్నామా అనేది మాత్రమే చాలా ముఖ్యము. మనము కూడ క్రీస్తు యొక్క రూపమును ధరించినట్లయితే నిశ్చయము దెబోరావలె లేవనవుతుంది.